# బి.ఎస్.ఎన్.ఎల్. ఎంప్లాయీస్ యూనియన్

## ఆంధ్రప్రదేశ్ సర్కిల్ బ్రాంచి

BSNLEU

# న్యూస్... వ్యూస్...

1-1-2012

బులెటిన్-1

**1. స్కేల్ మాగ్జిమం పెంచి ఆర్.ఎం. / గ్రేడ్-డి తదితరులకు పే ఫిక్సేషన్‌లో ఏర్పడుతున్న స్టాగ్నేషన్‌ను సవరించాలి- బిఎస్ఎన్ఎల్ఇయు డిమాండ్**

రెగ్యులర్ మజ్దూర్లు మరియు తదితర సమానమైన కొన్ని క్యాడర్లలో ప్రమోషన్ పొంది, పే ఫిక్సేషను సమయంలో పూర్తి ఇంక్రిమెంటు రాకపోగా, స్టాగ్నేషను ఏర్పడుతోంది. కనుక ఈ స్కేలు మాగ్జిమంను పెంచి స్టాగ్నేషను ఏర్పడకుండా చేయాలని డిమాండ్ చేస్తూ ఉదాహరణలతో సహా బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ నేషనల్ కౌన్సిల్‌లో ఎజెండా ఐటెమ్‌గా ఇచ్చింది.

**2. క్యాజువల్ కార్మికుల రెగ్యులరైజేషన్**

11.2.2008 నాటి నేషనల్ కౌన్సిల్ సమావేశంలో మేనేజ్‌మెంట్ హామీ ఇచ్చిన విధంగా 1.10.2000 నాడు రెగ్యుల రైజ్ కాకుండా, వివిధ కారణాల వల్ల మిగిలిపోయిన క్యాజువల్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని బిఎస్ఎన్ఎల్ ఇయు డిమాండ్ చేసింది. నేషనల్ కౌన్సిల్‌లో ఈ మేరకు ఎజెండా ఐటమ్ ఇచ్చింది.

**3. ఎస్సీ/ఎస్టీ ఉద్యోగులకు పరీక్షలలో వచ్చే అర్హతా మార్కుల రిలాక్సేషన్‌లో మరింత వెసులుబాటు కల్పన**

వివిధ డిఓపిటి మరియు డిఓటి ఉత్తర్వుల ప్రకారం ఎస్సీ/ఎస్టీ ఉద్యోగులకు వివిధ పరీక్షలలో ఇచ్చే మార్కులలో వెసులుబాటు కల్పించే విషయంలో బిఎస్ఎన్ఎల్ సరియైన విధానాలను అవలంబించడం లేదనీ కనుక ఎస్సీ/ ఎస్టీ ఉద్యోగులకు మరింత వెసులుబాటును అర్హత మార్కులలో కల్పించాలని డిమాండ్ చేస్తూ బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ నేషనల్ కౌన్సిల్‌లో డిమాండ్ చేసింది.

**4. బిఎస్ఎన్ఎల్‌కు 'ఫెయిర్' స్టేటస్**

ప్రభుత్వరంగ సంస్థల పనితీరు ఆధారంగా వాటి గ్రేడింగును డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ ప్రకటిస్తుంది. 2010-11 సంవత్సరానికిగానూ 3.963 రేటింగుతో బిఎస్ఎన్ఎల్‌కు 'ఫెయిర్' గ్రేడింగ్ వచ్చింది. ఎంటిఎన్ఎల్‌కు 3.8.36 రేటింగుతో 'ఫెయిర్' గ్రేడింగ్ వచ్చింది.

**5. బిఎస్ఎన్ఎల్‌లోని ఉద్యోగులకు కంప్యూటర్ అడ్వాన్స్ నిలిపివేత - బ్యాంకులలో తీసుకోవాలని సూచన**

బిఎస్ఎన్ఎల్‌లో ప్రస్తుతం వున్న ఆర్థిక పరిస్థితిని దృష్టిలో వుంచుకొని, బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులను బ్యాంకులో కంప్యూటర్ అడ్వాన్సను తీసుకునే విధంగా ప్రోత్సహించాలని, తద్వారా బిఎస్ఎన్ఎల్‌కు ఆర్థిక వెసులుబాటు కల్పించాలని బిఎస్ఎన్ఎల్ కార్పొరేటు ఆఫీసు ఉత్తర్వు నెం. డిజిఎం (బిఎఫ్‌సి) నెం. 1-4-2010-బి, తేది 16.12.2011 ద్వారా ఆదేశించింది.

**6. రిటైర్డ్ ఉద్యోగులకు స్టాఫ్ క్వార్టర్లు ఇచ్చే అధికారాన్ని సిజిఎంలకు ఇస్తూ ఉత్తర్వులు జారీ**

1. ఆరునెలలుగా ఖాళీగా వున్న / ఖాళీగా వుంటాయని భావిస్తున్న స్టాఫ్ క్వార్టర్లను రిటైరైన బిఎస్ఎన్ఎల్/ డిఓటి ఉద్యోగులకు ఇచ్చేఅధికారాన్ని సిజిఎంలకు ఇచ్చారు.
2. ఇందుకోసం రిటైరైన ఉద్యోగి తన పెన్షను పేమెంటు ఆర్డరు జిరాక్సు కాపీని జతపర్చి సిజిఎంకు అప్లికేషను పెట్టుకోవాల్సి వుంటుంది.
3. ప్రస్తుతం ఉద్యోగంలో వున్న బిఎస్ఎన్ఎల్ ఉద్యోగితో హామీపత్రాన్ని రిటైర్డు ఉద్యోగి సమర్పించాల్సి వుంటుంది.
4. రిటైర్డు ఉద్యోగికి గరిష్టంగా రెండు సంవత్సరాలు క్వార్టరు అలాట్ చేస్తారు. ఇరుపక్షాలూ రెండు నెలల నోటీసుతో క్వార్టరు ఖాళీ చేయడానికి, చేయించడానికి అధికారం వుంటుంది. అలాట్ చేసిన క్వార్టరు కనీసం ఆరునెలలు వుండాల్సి వుంటుంది.
5. గరిష్టంగా రెండు సంవత్సరాల అలాట్‌మెంటు పూర్తయిన తర్వాత తిరిగి క్వార్టరు కావాలనుకుంటే తిరిగి అప్లికేషను పెట్టుకోవాల్సి వుంటుంది.
6. మూడు నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్‌గా చెల్లించాల్సి వుంటుంది. క్వార్టరుకు ఎలాంటి డ్యామేజ్ లేదని భావిస్తే, ఈ సెక్యూరిటీ డిపాజిట్‌ను తిరిగి చెల్లిస్తారు.

**7. కారుణ్య నియామకాలపై కార్పొరేటు ఆఫీసు క్లారిఫికేషన్**

కారుణ్య నియామకాలలో పోస్టులు లేక అనేకమంది వెయిటింగు లిస్టులో వున్న సంగతి తెలిసిందే. 31.3.2008 నాటికి బిఎస్ఎన్ఎల్‌లో వున్న పోస్టుల సంఖ్య పై సీలింగు విధిస్తూ కార్పొరేటు ఆఫీసు ఉత్తర్వులు ఇచ్చింది. అయితే ఈ ఉత్తర్వులలో కారుణ్య నియామక పోస్టుల ప్రస్తావన లేదు. దీనిపై సర్కిల్ ఆఫీసు కార్పొరేటు ఆఫీసుకు క్లారిఫికేషన్ కోరుతూ లేఖ రాసింది. దీనిపై క్లారిఫికేషన్ ఇస్తూ కార్పొరేటు ఆఫీసు జవాబు ఇచ్చింది. ఈ లేఖ ఆధారంగా పెండింగులో వున్న కొన్ని కారుణ్య నియామకాలు పూర్తి చేయడానికి బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ఎ.పి. సర్కిల్ ప్రయత్నిస్తుంది.

**8. 1.1.2007 నుండి 7.5.2010 మధ్యలో ప్రమోషన్ వచ్చిన ఉద్యోగులు - రివైజ్డ్ ఆప్షను ఇచ్చుకునే సౌకర్యం**

1.1.2007 నుండి 7.5.2010 మధ్యలో ప్రమోషన్ వచ్చిన బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు గతంలో 1.1.2007 నుండి ఆప్షను ఇచ్చుకున్న పక్షంలో వారి వేతన ఫిక్సేషనులో తక్కువ వేతనం వచ్చింది. ప్రమోషన్ తేదీ నుండి వారు వేతన ఫిక్సేషను ఆప్షను ఇచ్చుకున్న పక్షంలో వారికి అధిక వేతనం లభిస్తుంది. దీన్ని దృష్టిలో వుంచుకొని పై విధంగా ఆప్షను ఇచ్చుకోలేని ఉద్యోగులకు మరొక్క అవకాశం కల్పించే ఉద్దేశ్యంతో బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ కృషితో ఉత్తర్వు నెం. 1-37/2001-(పిఏటి), తేది 22.12.2011 ద్వారా కార్పొరేటు ఆఫీసు ఉత్తర్వులు జారీ చేసింది.

**9. ఐటిఎస్ అధికారులను తిరిగి బిఎస్ఎన్ఎల్‌లో నియమించుకోవడానికి రిక్రూట్‌మెంటు రూల్సు మార్పు**

బిఎస్ఎన్ఎల్‌లో విలీనానికి ఐటిఎస్ అధికారులు అంగీకరించకపోవడం, ఐటిఎస్ అధికారుల విలీనం లేదా వారిని డిఓటికి బదిలీ కోరుతూ జెఎసి ఆధ్వర్యంలో సమ్మె జరగటం తెలిసిందే. ఆ తర్వాత దాదాపు 387 మంది ఐటిఎస్ అధికారులను డిఓటికి పంపించివేశారు. ఇప్పుడు పిటిఎస్ అధికారులను తిరిగి బిఎస్ఎన్ఎల్‌లో నియమించు కోవడం కోసం ప్రత్యేక రిక్రూట్‌మెంటు రూల్సును 26.12.2011న బిఎస్ఎన్ఎల్ ప్రకటించింది. ఈ నియామక రూల్సు ప్రకారం 58 సం॥లలోపు ఉన్న ఐటిఎస్ అధికారులు తిరిగి బిఎస్ఎన్ఎల్‌లో కొనసాగే అవకాశం ఏర్పడుతుంది.

**10. 2011లో భారతీయ టెలికం రంగం**

1. మొబైల్ రంగంలో టారిఫ్‌లను ప్రైవేటు టెలికం కంపెనీలన్నీ ఆగస్టు 2001 నుండే పెంచాయి. బిఎస్ఎన్ఎల్ తన టారిఫ్‌లను పెంచలేదు.
2. 11/2009 నుండి 8/2010 దాకా మొత్తం 18.2 కోట్ల వినియోగదారులు పెరగగా, 9/2010 నుండి 8/2011 దాకా మొత్తం 15.9 కోట్లు వినియోగదారులే పెరిగారు. అంటే వినియోగదారులలో 12.6% తగ్గుదల వుంది.
3. నెలనెలా పెరిగే వినియోగదారుల సంఖ్య 66 లక్షలకు పడిపోయింది. గత నాల్గు సంవత్సరాలలో ఇదే అతి తక్కువ పెరుగుదల.
4. 70 కోట్లమంది గ్రామీణ జనాభాలో కేవలం 20 కోట్ల మంది గ్రామీణులే మొబైల్ వాడకందారులుగా వున్నారు. ఈ శాతాన్ని పెంచాలని ట్రాయ్ ప్రయత్నిస్తోంది.
5. బ్రాడ్‌బ్యాండ్ పెరుగుదల కేవలం 23%గా మాత్రమే వుంది. ఈ సంవత్సరంలో వున్న అంచనాల కన్నా ఇది చాలా తక్కువ.
6. మొబైల్ నెంబర్ పోర్టబిలిటి అమలు కాని వినియోగదారులపై దీని ప్రభావం అతి తక్కువగా వుంది.
7. ఒక ఫోను పై సగటున వస్తున్న ఆదాయం గణనీయంగా తగ్గింది.
8. ట్రాయ్ నిబంధనల్ని ఉల్లంఘించిన అనేక ప్రైవేటు టెలికం కంపెనీలకు లైసెన్సుల రద్దు జరగలేదు.
9. నూతన టెలికం విధానం 2011 ముసాయిదా ప్రకటించబడింది. కానీ 2012లో తుదిరూపు ఇచ్చే అవకాశం వుంది.
10. బిఎస్ఎన్ఎల్ / ఎంటిఎన్ఎల్ మార్కెట్ షేరు గణనీయంగా పడిపోయింది.
11. దేశరక్షణ / భద్రత విషయంలో నెట్‌వర్క్ రహస్యాలకు సంబంధించి ఎలాంటి చర్యలూ గైకొనబడలేదు.
12. జస్టిస్ శివరాజ్ కమిటీ నివేదిక (2జి స్పెక్ట్రమ్) పై ఎలాంటి చర్యలూ తీసుకొనబడలేదు.

**11. బెస్ట్ 3జి సర్వీసు ప్రొవైడర్‌గా బిఎస్ఎన్ఎల్‌కు అవార్డు**

1. 3జి సర్వీసుల నిర్వహణలో 69% వోట్లతో బిఎస్ఎన్ఎల్ బెస్ట్ అవార్డును కైవశం చేసుకుంది. ఇతర సర్వీసు ప్రొవైడర్లు ఎక్కువ స్పీడ్‌తో బ్రాడ్‌బ్యాండ్ సౌకర్యం కలుగజేస్తున్నా, అందజేస్తున్న వేగానికి, తక్కువ ధరలకే అందజేయడంలో బిఎస్ఎన్ఎల్ ఈ అవార్డును గెలుచుకోగలిగింది.
2. 30.11.2011 నాటికి దేశంలోని టెలిడెన్సిటి 74.94% వుంది. బ్రాడ్‌బ్యాండ్ టెలిడెన్సిటి 1.06% వుంది. బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్లలో బిఎస్ఎన్ఎల్ వాటా 68%గా వుంది.
3. భారతదేశంలో 2009-10 సంవత్సరంలో టెలికంరంగంలో పెట్టుబడి 2,86,837 కోట్లు కాగా 2010-11 సంవత్సరంలో ఈ పెట్టుబడి 3,37,683 కోట్లకు పెరిగింది.

   టెలికం రంగంలో వివిధ సర్వీసుల ద్వారా ఆదాయం 2009-10లో 1,57,985 కోట్లు కాగా, 2010-2011లో 1,71,719 కోట్లుగా వుంది.

   ఈ మొత్తం ఆదాయంలో ప్రైవేటు టెలికం కంపెనీల ఆదాయం 2009-10లో 75.18% కాగా, 2010-11లో ప్రైవేటు టెలికం కంపెనీల వాటా 79.63 శాతానికి పెరిగింది.

   దేశవ్యాప్తంగా అన్ని టెలికం కంపెనీల సెల్‌టవర్లు కలిపి 3,50,000 వున్నాయి. వీటి నిర్మాణానికి దాదాపు లక్ష కోట్లు ఖర్చయింది.